**పచ్చి పడుచుదనంలా** కొత్త తాటాకులు పరిచిన పందిరి పరిమళాన్ని కమ్మగా విరజిమ్ముతూంది.

పైరగాలి ఒగరుగా, పరువపు పొగరుగా నిలువునా వూపేస్తూంది.

చిరిగే సిగ్గు తెరలకు చిమ్మ చీకటి మాసికలు వేస్తూంది.

పరాయి దాని కౌగిట్లో మొగుణ్ణి చూసిన మగువలా పెట్రొమాక్సు లైటుకాంతి మసగ్గా వెలుగుతూ గుంజకు వ్రేలాడుతూంది.

పెళ్ళయి రెండ్రోజులైనా ఆ ఇల్లింకా చుట్టాలతో ఇరుగ్గా కిటకిటలాడుతూంది.

లోపలున్న వాళ్ళకి ఒళ్ళు చిటపడిలాడి కాబోలు ఇవతల కొస్తున్నారు. మళ్ళీ పిలిస్తే విసుక్కుంటూ పోతున్నారు.

పనున్నా, లేకున్నా కంగారుగా తిరిగేస్తున్నారు జనం.

పట్టుచీరల పరపరలు.

వావి వరసల పిలుపుల గలగలలు.

వేళాకోళాల, కేరింతలు కిసకిసలు.

కొసరి కొసరి వడ్డించే వాళ్ళ మాటల విసుర్లు, మొహమాటస్తుల ముచ్చటైన కసుర్లు భోజనాల సందడిని తెలియజేస్తున్నాయి.

పందిరి చుట్టూ పరుచుకున్న చీకటి.

పొరుగిళ్ళలోని గుడ్డి దీపాల కాంతినిగూడా దూర నియ్యకుండా అదుపు చేస్తూ నిలబడ్డ గోడలు నల్లటి ఇనుప తెరల్లా ఉన్నాయి.

వాటి నానుకొని కొన్ని విప్పిన ఎడ్లబళ్ళు ఉన్నాయి.

బళ్ళ తొట్లలో ఉన్న గడ్డిని మేసే పశువుల మెడలో గంటలు లయబద్ధంగా గణగణ లాడుతున్నాయి.

శోభనం గదికున్న చిల్లుల్లోంచి బెదురుగా, కుతుకంగా చూసే కళ్ళలా చుక్కలు కొన్ని పల్చని మేఘాల మేలి ముసుగుల్లోంచి నిక్కి నిక్కి చూస్తున్నాయి.

దును.' ఇదో లుంగీ కట్టిన మగకోయిల గొంతు.

'వూఁ . . .ఇన్నాళ్ళు లేని తొందర ఇప్పుడు వచ్చిందేమిటి?'

'లేనప్పుడెలానూ లేదు. ఎదురుగా వూరిస్తుంటే వదిలేదెలా? పెళ్ళి నిశ్చయమై అయిదు నెలయింది. పెళ్ళయి రెండ్రోజులైంది. ముహూర్తం కుదర్లేదని ఎల్లుండి దాకా ఆగాలని శాసిస్తే . . . ఒళ్ళు మండిపోయింది.'

'అబ్బా! కూచుంటేనే జారిపోతూం దీ చాప. ఈ రెండు రోజులూ ఆగండి. నన్నల్లరి పెట్టకండి. రేపేమన్నా తేడా పాడాలు వస్తే మనమే భరించాలి. నా మాట వినండి. ప్లీజ్.' బతిమాలుతూంది ఆ కోయిల.

'వూహూఁ . . .చుట్టూ లైట్లు వేసేసి మన వాళ్ళంతా మూగేసి కేకలేస్తున్నా వినొద్దల్నా.' ఆమెని ఆక్రమించుకోబోయాడు.

ఇంటి వెనక పెరట్లో నూతిలో ఏదో దభ్ మన్న చప్పుడు...ఉలిక్కిపడ్డా రిద్దరూ.

"ఎవరో నూతిలో పడ్డారేమోనండి!"ఆమె గొంతు వణికింది. ఆమె గుండె చప్పుడు హెచ్చింది.

"అయ్యో! నా బిడ్డో. . . .రక్షించండ్రో..."

కేకలు, అరుపులు, ఏడ్పులు . . . . ఉరుకులు, పరుగులు . . . .

చుట్టాలంతా దొడ్లో చేరిపోయారు.

నేలబారు నుయ్యి. ఒరలు సిమెంటుతో చేసి దింపారు. గజమన్నర వ్యాసం ఉంటుంది. నాలుగు బారల లోతులో నీళ్ళు ఉంటాయి. అందుకే గిలక లేదు. లావు పగ్గం లేదు.

నూతిలోకి వెంటనే దిగిన వాళ్ళు లేరు.

నిచ్చెన వేశారు.

టార్చిలైటుతో చూస్తే నీటిపైన లే రెవరూ.

బుడగ లొస్తున్నాయి.

ఎవరో లోపలికి దిగారు.

కోడలు.

కొందరి చూపుల సూదులు, మరి కొందరి. పలుకుల పదునులు అణువణువునా కోసేస్తున్నాయి పెళ్ళి కూతురు వరుణని.

ఆమె కన్నీటి సెలయేళ్ళు కరడు కట్టిన మౌఢ్యపు బండల్ని తాకినా అవి ఆర్ద్ర మవడం లేదు.

రాత్రికి రాత్రే కుర్రాణ్ణి మట్టి చేసి, ఆ తడి ఆరకుండానే మగపెళ్ళి వారు బళ్ళు కట్టుకుని వెళ్ళిపోయారు.

పెళ్ళి కొడుకు ఈశ్వరచరణ్ పెద్దల మాటని జవదాటలేదు.

అతని మనస్సులో వరుణని ఓదార్చాలనిపించింది. ఏదో చెప్పాలని ఉంది.


కానీ, కనీసం ఆమెని చూసి వచ్చే అవకాశంకూడా ఇవ్వలేదు.

ముందు వెళ్ళే బండిలో పెద్దలు, రెండో బండిలో తల్లి, అన్నా వదినల ఏడుపు తోణికే ఏవో మాటలు, ఆఖరి బండిలో తను, పిల్లలు.

ఈశ్వర్ వెల్లకిలా పడుకుని ఆకాశం వైపు చూస్తూ ఆలోచిస్తున్నాడు.

చంద్రుడనే నుయ్యిలో మచ్చలా తేలిన అన్న కొడుకు శవం. మూర్తీభవించిన శోక దేవతల్లా ఉన్న మేఘాలు బంధువుల ముఖాల్లా ఉన్నాయి.

ఎక్కడో దూరంగా మిణుకు మిణుకు మంటూ మెరుస్తున్న రెండు జంట నక్షత్రాలు తన వైపు ఆశతో చూస్తున్నవరుణ కళ్ళలా ఉన్నాయి.



గదిలో కడుగు పెట్టే శోభనపు పెళ్ళికొడుకు ముఖంలా చంద్రుడు నిండుగా ఉన్నాడు. అయితేనేం, ఇప్పుడు పెళ్ళి కూతురి విశాల కేశపాశంలా ఆతణ్ణి కారుమబ్బులు కమ్మేసి ముసుగులో ముద్దాడుతున్నట్లు, పట్టు విడిపించుకుంటున్నట్లు కప్పేస్తున్నాయి, దాటేస్తున్నాయి కప్పేస్తూ... దాటేస్తూ . . .

వీటన్నిటికీ అతీతులై పట్టూ, తమకేం పట్ట నట్టూ చిట్టచివరి గూడు బండిలో ఒక జంట గువ్వల కువకువలు.

'ఉష్ . . . .ఉఫ్ . . . .అబ్బబ్బ . . . . . అందర్నీ తప్పించుకునేటప్పటికి తల ప్రాణం జడ చివరికొచ్చింది.' ఆడో కోయిల గొంతు.

'ఇంకొంచెం ఆలిస్యం చేసుంటే అందర్లోనూ అమాంతం బుజాని కెత్తుకుని ఎక్కడికో తీసుకు పోయుందును. లేదా డామ్మని గది తలుపులు వేసుం

పదేళ్ళ కుర్రాణ్ణి పైకి తీసుకొచ్చారు.

ఆ కుర్రాడి కెగశ్వాస దిగశ్వాసగా ఉంది.

నీళ్ళు కక్కించారు.

ఆ కుర్రాడి తలకి నెవరు కణతన తగిలిన పెద్ద గాయం. నెత్తురు అంటింది.

డాక్టరు కోసం పరుగెత్తారు.

డాక్టరు వచ్చే లోపున కుర్రాడు కళ్ళు తేలేశాడు. వాడి తల్లి వాడి మీద పడి ఏడుస్తూంది.

డాక్టరుతో వచ్చిన తండ్రి జరిగింది తెలుసుకుని స్పృహ తప్పి పడిపోయాడు.

అన్నగారి కొడుకుని ఆ స్థితిలో చూసిన పెళ్ళి కొడుకు, మామ్మ, తాతయ్య ... రోదన ధ్వనులు.

ఆడపెళ్ళి వారికి శాపనార్థాలు.

ముఖ్యంగా పెళ్ళి కూతురు అడుగు పెట్టిన వెంటనే ఈ ఘోరం జరిగిందన్నారు.

తన కొడుకుని పొట్టన పెట్టుకుందంది తోడి

తను మాత్రం లేదు.

అవును. తనో శూన్యం.

తనలో ఒక మూల గూడుబండిలోని ముచ్చట, వెచ్చని నూర్పులు, బెదురుతూ మసగ్గా కనబడే వరుణ కళ్ళు, గుండె వెచ్చదనం, అందుకోబోయిన పెదవుల తీపి అనుభూతికి చేరువలో మృత్యుభీకర వికటాట్టహాసపు అలజడి, ఆత్రత, ఆవేదన, శాపం, కోపం, తాపం, పాపం, మూర్ఖం. అదలింపు, బెదిరింపు. ఏవో ప్రశ్నలు. భరించరాని తలనొప్పి.

కళ్ళు మూసుకున్నాడు. నిద్ర పట్టేసింది.

• • • •

ఏం చేసినా కునుకు పట్టదు. ఎంత మూసినా రెప్పల్లో బిగువు లేదు.

తన మనస్సు ఉరుములు, మెరుపులు నిండిన ఆకాశం.

అందరూ ఉన్నారు.

తనలో ఏం లేదు.

వూపిరి సలప నివ్వని ఉక్కిరి బిక్కిరి.

ఏదో బలవంతాన కూరుతున్నట్టు తన పేగుల్ని తెంపి, తెంపి ఎవరో మెడకు ఉరి వేసుకుంటున్నట్టు, గుండెని భరించలేని ఒత్తిడితో నొక్కుతున్నట్టు భావన.

తన పొందు కోసం తహతహలాడే కళ్ళు ఒక వైపు.

తన చావుకి 'నువ్వే' కారణం అని తేలవేస్తున్న కళ్ళు మరో వైపు.

వెచ్చగా చేరదీసే నిశ్వసించే కౌగిలి ఒక వైపు.

చల్లగా జారిపోయే తనని నమ్మని బిడ్డ స్పర్శ మరో వైపు.

వరుణ ఎవరో తనని తరుముతున్నట్టు లేచి పెరటి వైపు వెళ్ళబోయి సుయ్య, శవం, దుఃఖం, తిట్లు కనబడి, వినబడి తడబడింది—ఆగిపోయింది.

వీధి వాకిలి తెరిచి చీకట్లో నడిచి, చివరగా కనిపించే గూడుబండి దగ్గిరికిపోయి లోపల కూర్చుంది.

ఆర్తిలో ఆ చాపని తడుముతూ, వినబడని ఏవో మాటలు వింటూ, కనబడని కావలసిన రూపాన్ని కంటూ ఏడ్చేస్తూంది.

తాను చెయ్యని నేరానికి బలై పోతూంది.

తాను చేరరాని దూరానికి విసిరి వేయబడుతూంది.

బండి తడక కేసి తల బాదుకుంది.

తపన తగ్గ లేదు.

తనూ వూరి బావి వైపు నడుస్తూంది.

గట్టు మీది కెక్కింది.

"అమ్మా!" అరుస్తూ తండ్రి.

•  •  •  •

పెరట్లోకి తోడు రమ్మంటే వినుక్కున్న తల్లిది ఆ తప్పు. బావిలో సరదాగా చిన్న బొక్కెనతో నీళ్ళు తోడబోయిన కుర్రాడిది ఆ తప్పు.

ఉన్న ఒక్క లైటుని లోపలికి పట్టుకుపోయిం దెవరో . . .వాళ్ళది ఆ తప్పు.

పడిన వెంటనే దిగి తీయని పెద్దలది—ఆతప్పు.

వూళ్ళో ఒక డాక్టరుకైనా ఉజ్జోగం వెయ్యని ప్రభుత్వం, పిలిచిన వెంటనే రాలేకపోయిన డాక్టరు, అనవసరంగా తనని నిందించి ఆత్మ హత్యకు పురిగొల్పిన మగపెళ్ళివారు . . . . . అందరూ దోషులే.

కానీ ఆ నేరం మోపింది తన పైన మాత్రమే. శతకోటి దరిద్రాలలో ఇదో చవిచూడని దరిద్రం.

అసలు ఈశ్వర్ తనని గురించి ఏమనుకుం టు న్నాడు? వెళుతూ, వెళుతూ తనవైపు చూడలేదు. మాటాడలేదు. కబురు పంపలేదు. చివరికి తన ఉత్త రానికి జవాబు లేదు.

అయితే కట్టిన తాళికి విలువ లేదా?

కుర్రాడి చావుకి, ఈ తాడుకి సంబంధమేమిటి?

ఇక ఈశ్వర్‌ని మరచిపోవలసిందేనా?

వూళ్ళో వాళ్ళ జాలి చూపుల్ని, ఇంట్లో వాళ్ళ వోదార్పుల్ని చీకటి పడగా గుర్తుకువచ్చే దారుణ మధుర స్మృతుల్ని, పెరట్లో కనబడిన భయం కర దృశ్యపు స్ఫురించే అనుభూతిని తను తట్టుకోలేక పోతూంది.



# కాలం కాటేసింది

— వజ్రేంద్ర

తండ్రి గూడా కలగజేసుకోలేని పరిస్థితి.

తల్లి తన వైపు చూడలేని, చూసి తన దుఃఖాన్ని ఆపుకోలేని నిర్భాగ్య స్థితి.

ఈశ్వర్ నిర్ణయం మీద తన జీవితం ఆధారపడి ఉంది.

ఆ ఆశ ఒక్కటే బ్రతికిస్తూంది తనని.

వరుణ ఉత్తరాలు చదువుకున్న కొద్దీ ఈశ్వర్‌కి ఆమెకు అన్యాయం చెయ్యకూడ దనిపిస్తూంది.

కానీ, ఇంట్లో వాళ్ళందరు ఆ మాట ఎత్తితే భగ్గుమంటున్నారు. ఇక ఏమైనా నానరే ఆడిగెయ్యాలి. నిశ్చయించుకున్నాడు.

'అమ్మా! వండుకుని తినలేక చస్తున్నానే!' తల్లితో చెప్పడం ప్రారంభించాడు.

ఏదో సంబంధం చూసి చేసే దాకా ఆగరా నాయనా. ఆ మహాతల్లి నిచ్చి చేస్తే పదేళ్ళ పసివాణ్ణి మట్టి చేయాల్సివచ్చింది. ఈసారి జాతకాలూ అవీ చూపించి . . .'

'అమ్మా!' కోపంగాఅరిచాడు. తల్లి ఉలిక్కిపడింది.

వరుణతో నా పెళ్ళి అయింది. మనుగుడుపు ఆగిపోయింది. వదిన అజాగ్రత్త వల్ల వాడు పోయాడు. ఆ పొరపాటు ఆమె మీద రుద్దుతారేం! తనేం చేసింది మధ్యల్లో? అతని మనోనేత్రంపై వరుణ దీనస్థితి బొమ్మలా కదులుతూంది.


'అను నాయనా. అను. నీ తల్లిలా నీ చదువూ సంధ్యా సొకులూ ,షికార్లూ అన్నీ చూసి, నిన్నింత వాణ్ణి చేసినందుకు నువ్వానాల్సి నమాటే. మేం పడాల్సిందే. నిన్నుగాక మొన్నొచ్చిన పెళ్ళాం తీపి . . . . నా బంగారు తండ్రిని తప్పుకుంటే కడుపు తరుక్కుపోతుంది. నీకేం బాధ? మింగిన మహమ్మారి బాగానే ఉంది.' చేతులు తిప్పుకుంటూ తనని వదినగారు దులిపేస్తుంటే ఆమెని అసహ్యించుకున్నాడు. ఈశ్వర్.

వదినా! మీ బాధ్యత కొద్దీ మీరు చేశారు. అంతమాత్రాన నా వ్యక్తిత్వాన్ని చంపుకుని కృతజ్ఞత పేరుతో మీరు చేసే అన్యాయాలకి తల ఒగ్గి గంగిరెద్దులా తలూపులా ననుకోవడం మీ భ్రమ. నాకైతే మరో పెళ్ళి చేస్తారు. దానికి సిద్ధపడే మరో దవుర్భాగ్యపు తండ్రి ఉంటాడు. రైటే. మరి ఆ పిల్ల జీవితం ఏం కావాలి? ఇప్పటికే సగం చచ్చుంటుంది. మొగు డొదిలేశా డంటారు. మృత్యువులా చూస్తారు. ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటుంది. అప్పుడు మీమంట చల్లారుతుందా? ఛీ ఛీ ఈ ఇంట్లో క్షణం ఉండను. నా వల్ల ఇంకెవరూ చావ వద్దు. సూట్‌కేసు గబగబా సర్దుకుని ముందుగా స్నేహితుడి రూమ్‌కి చేరుకున్నాడు.

ఆ రాత్రంతా ఆలోచిస్తూనే ఉన్నాడు.

స్వయంగా మావుగారి దగ్గిరికి వెళ్ళే దెలా? చెప్పడం ఇంకెలా? ఇంట్లో వాళ్ళు ఆనలు సహకరించరు. కనికరం గాని, సానుభూతి గాని చూపించరు.

మామగారు తన మొహం చూపించలేక, అడిగే ధైర్యం చాలక, మాటలు పడవలసి వస్తుందని, కుర్రాడు పోయి ఆరునెలలుకూడా కాలేదని జంకుతున్నాడని వరుణ రాసిన ఉత్తరం వల్ల తెలుసుకున్నాడు ఈశ్వర్.



'చిన్న - పెద్ద'

ఫోటో - ఎ.వి.వి. నరసింగరావు

తన వేదనని, చేయని తప్పుకి అనుభవిస్తున్న శిక్షని, భర్త నిర్ణయం తెలియక తాను పొందుతున్న మనోవ్యథని అక్షరాల్లో పొదిగిన వరుణ లేఖ లతణ్ణి ఎక్కడున్నా వెన్నాడుతున్నాయి.

'ఏమిటి నీ ఉద్దేశం' అని నిలదీస్తున్నాయి.

ఏకాంతాన్ని చచ్చీ చెడి వెతుక్కుని, చేరువైన ఆ మరపురాని మధుర సన్నివేశంలో ఎంత ఘోరం?

అపురూపంగా అందుకున్న పువ్వుని వాసన చూసే లోపున సుడిగాలి అపహరించినట్టు, అమృతపాత్రని ఆత్రతగా రుచి చూడబోతుంటే ఎవరో విషబిందువు చిందించినట్టు, మనోహర దృశ్యాన్ని మనసారా దర్శిస్తుంటే కళ్ళలో కారం పోసినట్టు... ఓహ్! ఎంత నరకం? ఈపీడకల తనకొక్కడికేనా?ఆమెకికూడా...

ఆ రోజున వాళ్ళంతా నానా మాటలు అనేసి వచ్చేస్తుంటే తనకీ తోచలేదు ఆమె నోదార్చాలని.

ఆ సమయంలో తనని వరుణ చూసిన చూపు జన్మలో మరిచి పోలేడు.

ఎన్నెన్నో భావాలు. ఇప్పుడు గుర్తువస్తున్నాయి.

ఇంట్లో వరుణని తిట్టే తిట్లు విని, విని తన మనస్సు తనపై తిరగబడింది. అందుకే ఒక్క జవాబు రాయలేదు. అంటే వాళ్ళ మూఢనమ్మకాలకి ఆ పిల్ల జీవితాన్ని బలి తీసుకున్న వాళ్ళలో తనూ ఒకడై ఉండేవాడు.

ఎవరో ఏదో అనుకుంటారని తనెందుకు హింస ననుభవించాలి?

మనస్సులో నిర్ణయించుకున్నాడు.

మిత్రుణ్ణి తీసుకుని మరునాడు మామగారింటికి బయలుదేరి వెళ్ళాడు.

వూరి చివర గుళ్ళో కూర్చుని మామగారికి కబురు పంపాడు.

ఆయన రాగానే పాదాలకి నమస్కరించి, తను ఉత్తరం రాయక పోవడానికి కారణం వివరించాడు.

ఆయన ఈశ్వర్ చేతులు పట్టుకుని "బాబూ! ఇప్పటికైనా నా పెర్రి తల్లి మీద నమ్మకం ఉంచి సరైన నిర్ణయం తీసుకున్నావు. నిన్ను తలుచుకుని అది కుమిలి పోని రోజు లేదు. ఇక ఇంటిల్లిపాదీ ఎలా బతుకుతున్నామో చెప్పలేను. అదిగో—నీ కోసం ఎంత బెంగెట్టుకుందో వరుణని చూడు." పొరలి వచ్చే దుఃఖాన్ని కండువా చాటున బిగబట్టుకున్నాడు.

అప్పుడు చూశాడు వరుణని.

వాడి వాలిన తామరపువ్వులా, నీళ్ళు లేక ఒరిగిన సన్నజాజి తీవలా, విదియనాటి నెలవంకలా, ఎండా కాలపు కొండ వాగులా ఉంది.

"వరూ..." ఆర్తితో ఎదురెళ్ళాడు.

మెరిసే కళ్ళతో, విరిసే ఆనంద భారాన్ని మొయ్యలేని దానిలా సోలిపోబోయింది. చటుక్కున ఆమె భుజాలు రెంటిని అందుకుని గుండెకు హత్తుకున్నాడు. ★